Reg No. 1118. విడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD

Vol. 30. Andhra Patrika Madras, Friday, 7-5-43 No. 30

ట్యూనిసుకు 16 మైళ్ల దూరంలో మిత్రసేనలు

లండను, మే 6:—

ఉత్తర ట్యూనీసియా నుగ్గభాగమును గురించి నేడు వచ్చినవార్త లత్యుత్సాహజనకముగా నున్నవి.

రెండు వైపులనుండి ట్యూనిసుకు ఆపాయము

ఇచ్చట ట్యూనిసు బిజర్టాల పతనముతో ట్యూనీసియా యుద్ధము ముగియును. మిత్రసేన బిజర్టాను సమీపించుటయేకాక ట్యూనిసుపైకూడ త్రోసికొనివచ్చుచున్నది. మెజ్జెజ్ ఎల్ బాబునుండి ఈ గాన్యము గా ప్రధాన బ్రిటిషు సైన్యములో కొంత భాగము బయలుదేరి ట్యూనిసుమార్గమున జర్మనులకు గల ముఖ్యరక్షణ స్థలమగు మాసికట్టును పట్టుకొనెను. మరికొంత బ్రిటిషుసేన టెబూర్బాకు 8 మైళ్ల నైరృతిగా నున్న జెబెల్ జెబాఅకాజ్ కొండ మీదుగా ట్యూనిసుకు పోవు మెజ్జెజ్లోయను చేరుకొన్నది. ఈ విధముగా రెండువైపులనుండి ట్యూనిసులోని శత్రుసేనకు అపాయమేర్పడును.

బ్రిటిషుసేన ట్యూనిసుకు 16 మైళ్ల దూరము

మెజ్జెజ్ ఎల్ బాబు-ట్యూనిసు మార్గమున బ్రిటిషు వశమైన మాసికట్టు ట్యూనిసుకు 16 మైళ్ల దూరము మాత్రమే. ఈ మార్గమునకు ఇప్పుడు బ్రిటిషువారు తెచ్చినంత బలములతో, సమానమైనబలములనుఉత్తరాఫ్రికాలో ఇతర ప్రదేశములలో గాని ఈ ప్రపంచయుద్ధములో ఇంతవరకు మరెచ్చటకాని బ్రిటిషువారు తేలేదు. మాసికట్టుపై వారి సంరంభము

టెబూర్బా

టెబూర్బాకు 8 మైళ్ల నైరృతిగానున్న జెబెల్ జెబాఅకాజ్ కొండ మిత్రమండలి ఆధీనమైన తరువాతను మెటూరునుండి దక్షిణముగా కొంత అమెరికనుసేన టెబూర్బా సమీపమునకు వచ్చిన తరువాతను టెబూర్బా ఎక్కువకాలము శత్రువశమునందుండునని తలచుటకు వీలులేదు.

బిజర్టా మార్గము

పైన వచ్చినవార్తలు ఉత్తర ట్యూనీసియా మధ్యభాగమునకు సంబంధించినవి ఉత్తర ట్యూనీసియా ఉత్తరభాగమున బిజర్టాకు పోవుమార్గమున గారాయట్ ఆచ్ కెల్ సరస్సుకు ఉత్తరమున నున్న జెబెల్ మెనిటీ కొండ అమెరికనుసేనకు ఆటంకముగా నుండెడిది. ఆ కొండ యిప్పుడు శత్రురహితమైనది. బిజర్టావంకకు పురోగమన మిక నిరాటంకముగా కొనసాగును. సరస్సు యొక్క దక్షిణతీరమునగల ఆచ్ కెల్ కొండ కూడా చాలావరకు అమెరికను సైనికుల ఆక్రమణకు క్రిందకు వచ్చినది. జర్మనుల తిరుగుదాడులు సార్థకముకాలేదు.

అమ్మ బ్రిటిషుసైన్యముకూడ తలయెత్తినది

ఉత్తర ట్యూనీసియా దక్షిణ ప్రాంతమున ప్రవేశించిన పాంటు మాఫాసు ప్రదేశమునకే పోరుసాగించుచున్నదికాని అచ్చట చెప్పదగిన విశేషము అష్టమ బ్రిటిషు సైన్యము యొక్క సంరంభము. అష్టమ బ్రిటిషు సైన్యమువల్ల వత్తిడి హెచ్చుటచేత శత్రువు వెనుకకుతగ్గి జాఘూవన్ ప్రదేశమున యుద్ధముచేయుటకు సిద్ధమగుచున్నాడు.



ఉదయము ప్రారంభమయ్యెను. మధ్యాహ్నమగుసరికి అచ్చట శత్రువు నిలువలేక పారిపోయెను. శత్రువు ఎక్కువగా ప్రతిఘటించునని అనుకొన్న ఈస్థలము కొలదిగంటలలోనే అతని పట్టునుండి వదలిపోయినది. బ్రిటిషు బాహుబలమే తప్పితే ఇందుకు వేరు కారణము లేదు.

బ్రిటిషు విమాన బలాధిక్యత

ఇచ్చట 12 మైళ్ల ప్రదేశమున నూర్లకొలది బ్రిటిషు విమానములు బాంబులు వేసి, శత్రురక్షణలను నాశముచేసి బ్రిటిషుసేనకు ముందుకు నడవిపోవుటకు దారి కల్పించెను. తర్వాత బ్రిటిషుసేన ఫిరంగులనువిన్నవలిడిగా ప్రయోగించెను. గొప్ప ఓటమికి లోనైనను హతశేషులైన జర్మను సైనికులు నాలుగు మూలలకు చెదరకుండ ఒకేసంపుగా వెనుకకు తగ్గుట వారి స్థయిర్యమునకు నిదర్శనమని చెప్పక తప్పదు.

ట్యూనిసుకు పోవు సమస్థలము

జెబెల్ జెబాఅకాజు కొండపట్టును మెజ్జెజ్ ఎల్ బాబునుండి ఈశాన్యముగా మాసికట్టు పట్టును బ్రిటిషుసేన, ట్యూనిసుకు తీసికొని పోవు సమస్థలములో అడుగుపెట్టెను చాలామంది జర్మను సైనికులు ఖైదీలుగా చిక్కిరి. వెల్లుడవలె వచ్చిన బ్రిటిషుసేనలో జర్మను సైనికదళములు కొట్టుకొనిపోయినవి.

జర్మనులు మధ్యవక్కడ నిలువబడజాలరు

ట్యూనిసు పట్టణముపట్టనే గాని ఆలోగా మరి ఎచ్చటను సేనలను అయస్త్రపరచుకొని శత్రువు యుద్ధముచేయజాలడని రాయిటరు ప్రత్యేకసంపాదకుడు అభిప్రాయపడుచున్నాడు.

జెబెల్ జెబాఅకాజు కొండమీదుగా కొన్ని గంటలలోనే పూర్తిగా బ్రిటిషువారి స్వాధీనమైనది.

అమెరికా మంత్రి ప్రకటన

వాషింగ్టను, మే 6:—

ట్యూనీసియా యుద్ధస్థితినిగురించి అమెరికా సంయుక్తరాష్ట్రముల యుద్ధ మంత్రియగు స్టిమ్సనుగారు నేడు విలువరచిన ప్రకటనలో ఇట్లుకలరు:—

"ట్యూనీసియాలోని శత్రుసేనకు ఊరిత్రాడు బిగియును. శత్రువు పారిపోవుటకు ప్రయత్నింపక చివ్వరివరకు యుద్ధము చేయుటకే నిశ్చయించుకొన్నట్లున్నది. ఇక్కడనున్న శత్రుసైనికులు ఆరి తేరినవారు కాని సామాన్యులు కారు. అమెరికను బ్రిటిషు ఫ్రెంచి కాల్బలములు విమానబలములు పరస్పర సహాయముతో పనిచేయుటవల్లనే విజయములు సమకూరినవి. సిసిలీనుండి ట్యూనీసియాలోని జర్మనులకు సప్లయిలను త్రోలివేసినవలెనే చెప్పు నావలనుకుంచి బ్రిటిషుజాతి దళము మహోపకారము చేసెను. ట్యూనీసియా యుద్ధము చివ్వరిదశలో నున్నది."

మిత్ర విమాన దాడులు

గత నవంబరు 11 వ తేదీనుండి ఈ మే 2 వ తేదీ వరకు ఉత్తరాఫ్రికాలో 1655 శత్రు విమానములను 631 మిత్రవిమానములను కూలెను. 62 శత్రు నావలు విమాన దాడులవల్ల మునిగినవి. మిత్రవిమానములు మొత్తం 180 లక్షల టన్నుల బాంబులను పడవేసెను.

శత్రు నౌకా నష్టం

నిన్నటి రోజు రోజంతయు సిసిలీనుండి సప్లయిలతోను సైనికులతోను ట్యూనీసియా నుచేరుకొనుటకు శత్రునావలు పాటుపడినవి. అటువంటి నావలు తొమ్మిదింటిలో 2, బాంబుదెబ్బలకు మునిగిపోయెను. మిగత 7 రూపులేకుండ పాడైనవి. ట్యూనిసునురేవునున్న తీవ్రమగు అమెరికను విమానదాడికి సరియయ్యెను. మూరెట్టి మోదీవి దగ్గర 3 శత్రునావలకు చేటు మూడెను. 2 విమానాశ్రయములలో 26 శత్రువిమానములు ధ్వంసమైనవి. నిన్న శత్రుసైనిక స్థావరములపై సుమారు 1200 సార్లు మిత్రవిమానములు తిరిగి వచ్చెను.

Reg No. 1118. విడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD

Vol. 30. Andhra Patrika Madras, Friday, 7-5-43 No. 30

భారతనాయకులతో రాయబారాలు

కామన్సు సభ్యులప్రశ్నలకు అమెరిగారి జవాబు

లండను, మే 6:—

ఇటీవల భారతదేశములో జరిగిన సంఘటనలను విచారించి ఆ దేశమునందలి అన్ని పార్టీలవారు బ్రిటిషు ప్రభుత్వమువారితో రాయబారములు జరుపునట్లుచేయ ప్రయత్నింతురా? అని నేడు కామన్సుసభలో ఇండియామంత్రి ఎమెరీగారిని ప్రశ్నించిరి

అందుకు ఎమెరీగారి క్రింది విధముగా ప్రత్యుత్తర మొసంగిరి:—

ఇట్టి రాయబారములవలన ఫలముచేకూరునవకాశము కలదని నూహించు పరివర్తన లేమియు నిటీవల భారతదేశములో జరిగియుండలేదు.

'సదా విచారించుచున్నాను'

ఈ విషయమునకు సంబంధించిన సమస్యలత్యంత ప్రాముఖ్యము వహించునవగుటచే ఇండియా ప్రభుత్వము వారిప్పటికంటే ఎక్కువ నిర్మాణాత్మకమగు విధానము నవలంబింపవలసిన సమయము రాలేదా? అని ప్రశ్నింపగా 'ఈ సమస్యలనుగూర్చియే సదా నేను విచారించుచున్నాను' అని ఎమెరీగారు సమాధానము చెప్పిరి.

పండిత నెహ్రూతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుప అవకాశం

ప్రశ్న : పండిత నెహ్రూగారిని భారతదేశమునుండి మరియొకదేశము పంపిరా? లేదా ఇతర కాంగ్రెస్ నాయకులకును, ఆయనకును సంబంధమేమియు లేకుండచేసిరా?

ఎమెరీగారు: పండిత నెహ్రూగారు ఇండియాలో డిటెన్షనునందున్నారు. కాంగ్రెసు వర్కింగ్ కమిటీ యందలి యితర సభ్యులు ఆయన సహచరులుగా నున్నారు. తన కుటుంబమువారినో, కుటుంబ వ్యవహారముల విషయమై ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుట కాయన కనుమతి యొసంగబడినది.

ప్రశ్న: కామన్సు సభ్యులుగూడ పండిత నెహ్రూగారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవీలగునా?

ప్ర:— ఆయన కుటుంబమునకు జెందినవారైనచో, కుటుంబవ్యవహారములను గూర్చి ఉత్తరప్రత్యుత్తరములు చేయవీలగును (నవ్వు)

పార్లమెంటు సభ్యులు తమ లేఖల యొక్క ప్రతులను ఎమెరీగారికి పంపినట్లయిన, వారు పండిత నెహ్రూతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవీలగునా యను విషయమును స్పష్టముగా చెప్పవలసినదని వత్తిడి చేయగా 'ఆ విషయము ఇండియా ప్రభుత్వమువారికి సంబంధించినది' అని ఎమెరీగారు సమాధాన మొసంగిరి.

ఫజ్లుల్ హక్కు రాజీనామా

ప్రశ్న.—మాజీ బెంగాలు ప్రధాని ఫజ్లుల్ హక్కుగారి సంతకమునకుగాను గవర్నరు సిద్ధముచేసియుంచిన రాజీనామాలేఖ ప్రతి ఎమెరీగారికి అందెనా? హక్కుగారిచే బలవంతముగా రాజీనామా నిప్పించినందులకు బెంగాలునందలి ప్రోగ్రెసివు కోయలిషను పార్టీవారు ప్రకటించిన అసమ్మతిని ఎమెరీగారు విచారించిరా?

ఎమెరీ: రాజీనామాలేఖ ప్రతి నాకు అందియుండలేదు. ఇందు విషయమై గతిమాసము చెప్పినదానికంటె యెక్కువగా నేనేమియు చెప్పజాలను.

రాజీనామ సందర్భమున కొంతవత్తిడి జరిగిన మాట వాస్తవము కాదా యని యడుగగా బలవంతముగా రాజీనామా నిప్పించు ప్రమేయమేమియు నిందులేదనియు ఏదియెట్లున్నను ఈవిషయము బెంగాలు పార్లమెంటులో విచారింపబడదగినదై యున్నదనియు ఎమెరీగారు సమాధానము చెప్పిరి.

ద. ఆ. పై ప్రతీకారచర్య

ఇండియా ప్రభుత్వం వైఖరి తనకు తెలియదని అమెరి ప్రకటన

లండను, మే 6:—

భారతీయులకు ప్రతిబంధకము లేర్పరుచుటకై యిప్పుడు దక్షిణ ఆఫ్రికా పార్లమెంటువారు విచారించుచున్న బిల్లు మాదిరిలాండు రిస్ట్రిక్షన్ బిల్లును భారతదేశమునందలి దక్షిణఆఫ్రికా ప్రజల విషయమున గావింప ఇండియా ప్రభుత్వమువారుద్దేశించుచున్నారా? అని నేడు కామన్సుసభలో ఒకసభ్యుడు యడుగగా ఎమెరీగారిట్లు చెప్పిరి:—

అనధికార సభ్యుని బిల్లు ఒకటి కొంతకాలము క్రిందట ప్రతిపాదింపబడెనని తెలియుచున్నది. ఈ బిల్లు శాసనమగుచో ప్రశ్నలో నూహింపబడిన అధికారములవంటి అధికారములు ఇండియా ప్రభుత్వమువారికి లభించును కాని ఈ బిల్లుపై చర్చ ప్రస్తుత మెట్టి స్థితియందున్నదో, ఈ బిల్లు విషయమై ఇండియా ప్రభుత్వమువారి వైఖరి యేమో నాకు తెలియదు.

స్లోన్ గారు:— ద. ఆఫ్రికా భారతీయుల విషయమున శాసనము, నిబంధనలు గావింపబడుచుండుటచే, త్వరగా ఈ బిల్లు శాసనమగుటకు ఎమెరీగారు చర్యవహింతురా?

ఎమెరీగారు:— మరియొక పార్లమెంటులో బిల్లులు త్వరగా శాసనమగునట్లు చూచుపని నాదిగాదు.

పోలెన్సన్ గారు:— ద. ఆఫ్రికాభారతీయుల విషయమై గావింపబడుచున్న శాసనములను గూర్చి ఎమెరీగారికి క్రొత్త విషయము లేమైనను తెలియవచ్చినవా?

ఎమెరీగారు:— పత్రికలలో ప్రచురింపబడుచున్న విషయములు మినహా క్రొత్త విషయము లేమియు నాకు తెలియరాలేదు.

ఈ వేసంగిలో ఐరోపా దండయాత్ర ప్రారంభం

బిజర్టావద్ద శత్రుశేషం ఉంటే ఉండవచ్చు

వాషింగుటను, మే 6:—

అమెరికాప్రభుత్వ యుద్ధసమాచారశాఖాధిపతియగు ఎల్మరు డేవిసుగారు ఇట్లు చెప్పిరి:—

ఈ వేసంగిలోనే అయిరోపాఖండం మీదకు మిత్రసేనలు దండయాత్ర సాగించును. అందుకు సందేహం లేదు. ఈలోపుగనే ఉత్తరాఫ్రికాలో శత్రుబలమును పూర్తిగాతుడిచివేయవచ్చును. ఒకవేళ బిజర్టాలో శత్రుశేషం ఉంటే ఉండవచ్చును. దానిని క్రమేణ యాపుమాపుతూ యీలోగా ఐరోపాఖండంమీదకు దండయాత్రను సాగించుచుండవచ్చును. జర్మనులు బిజర్టాలోనే చిట్టచివరకు గట్టి స్థావర మేర్పరచుకొని కొంతకాలం పోరాడుతూ ఉండవచ్చును.

భారతదేశ ఆర్థికాభివృద్ధి

సాంఘికాచారాల మార్పు అవసరమని ఆమనుగారి సూచన

లండను, మే 5:—

పార్లమెంటువందలి లేబర్ పార్టీ సభ్యుడగు ఛార్లెస్ ఆమన్ గారు నేడు లండన్ టైమ్సు పత్రికలో యిట్లువ్రాసిరి:—

సుప్రసిద్ధులును, స్వతంత్రులునగు భారతీయుల రాయబారవర్గముతో రాజప్రతినిధి మాట్లాడకపోవుట పొరబాటు.

యుద్ధానంతరము స్వాతంత్ర్య ప్రణాళిక సరళంగా అమలుపరుపబడవలసినచో యుద్ధసమయమునందే సమస్యాపరిష్కారము జరుగవలసియున్నది. సమస్య పరిష్కారము కావలసినచో సాంఘికాచారములను తొలగించుట, లేక సంస్కరించుట, ఆర్థికాభివృద్ధి చేకూర్చుట అవసరమై యున్నది. భారతీయులు మాత్రమే తమ సాంఘికాచారములను మార్చుకొనగలుగుదురు. భారతీయులును ఆంగ్లేయులును పరస్పర సుహృద్భావమున తోడ్పడునప్పుడే ఆర్థికాభివృద్ధి చేకూరును.

ఈ కార్యమునందు రెండు ప్రతిబంధకములు మనకు కనబడుచున్నవి (1) భారతదేశములో రాజకీయ మత విభేదములు కానవచ్చుచున్నవి. భారతీయులే వీనిని పరిష్కరించుకొనగలుగుదురు. (2) భారతదేశము జనాభా, మొత్తము సౌభాగ్యము హెచ్చినను భారతదేశము నందలి వ్యక్తులు యిదివరకు కంటె చాల బీదవారైనారు. గ్రామములలో 100 కి 97 వంతులు, పట్టణములలో 100 కి 88 వంతులు నిరక్షరాస్యులుగా నున్నారు. సాంఘికాచారముల విషయమై విచారించుట కొక చిన్నకమిషనును ఆర్థిక విషయములను, ముఖ్యముగా దోడ్లు, రవాణా సౌకర్యములనుగూర్చి విచారించుట కొక కమిషను ఏర్పరుపవలెను. ఈ కమిషనులలో ప్రసిద్ధులు, విశ్వాసపాత్రులునగు భారతీయులుండవలెను. ఇట్టి పద్ధతి నవలంబించి నప్పుడే భారత స్వాతంత్ర్య సమస్య రాజకీయ స్పర్థలకును, వ్యక్తిగత వివాదములకును అతీతమై, గమ్యస్థాన ప్రాప్తికవసరమగు భావస్వాతంత్ర్యమునకు తావొసంగును.

భారతస్వాతంత్ర్యం

ప్రచారంసలువ లండనులో కొత్త సంఘం

లండను, మే 7:—

భారతదేశస్వాతంత్ర్యమును ప్రపంచంలో అన్ని దేశాలవారున్ను కూడా గుర్తించేలాను ప్రచారం చెయ్యడానికి బ్రిటనులో కొత్తగా ఒకసంఘమును స్థాపించవలయునని యీవారాళ లండనులో జరిగిన భారత కాంగ్రెసు కార్యసంఘ సభలో చాలామంది సభ్యులు గట్టిగా చెప్పారు. ఈ సూచనను పార్లమెంటు సభ్యులైన రహీయను, జాను డేవిసు, సిల్వర్మను, విలియంబోవు, ప్రొఫెసరు కెటలిను గార్లు మొదలైనవారు కూడా ఆమోదించారు. తామీ సంఘానికి సహాయం చేస్తామనికూడా వీరు వాగ్దానంచేశారు. బ్రిటను దొరతనంవారు ప్రభుత్వాధికారమును భారతీయులకు వశపరచడమును గురించి మిత్రమండలిలోని అన్ని దేశాల ప్రతినిధులున్ను భారతనాయకులతో ఆలోచించవలెను. ప్రభుత్వాధికారమును యిండియాలో యేపార్టీవారికి వశపరచవలెను అనే విషయమును ముందుగా నిర్ణయించడానికి మిత్రమండలి దేశాల ప్రతినిధులందరున్నుకలసి వక సార్వజనిక నియోజకవర్గమును యేర్పరచవలెను అని లండనులోని భారతకాంగ్రెసుసంఘ కార్యదర్శి అమియాబోసుగారు సభలో వకసూచన చేశారు. (ఒ. వి.)

రాజకీయ ఖైదీల విడుదల

వదంతులు నిరాధారమైనవి

లండను, మే 6:—

రాజప్రతినిధి క్రొత్త కార్యవర్గమువారు వెంటనే రాజకీయఖైదీల సమస్యను పరిష్కరించెదరనియు, గవర్నరు పదవులలో భారతీయులే నియమింపబడెదరనియు వ్యాపించిన వార్తలనుగురించి రాయిటరు విలేఖరి, పెద్ద అధికారులను విచారింపగా, అట్టి వార్తలకు ఏవిధమగు విలువను యొసగరాదని రూఢిగ తెలియవచ్చెను. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మారనంతవరకు, రాజకీయ ఖైదీలయెడల నవలంబించు విధానమును మార్పులుండవు. ఆకారణముచేతనే గవర్నరు పదవులకు భారతీయుల నియమించుట కవకాశము లత్యల్పము.

పోలాండు భవిష్యత్తు -స్టాలిను అభిమతము

లండన్, మే 6:—

బలీయమైనట్టియు, స్వతంత్రమైనట్టియు, పోలెండు దేశ మేర్పడుటే సోవియటు ప్రభుత్వమువారి అభిమతమనియు, యుద్ధానంతరము సోవియటు-పోలెండు దేశములు పరస్పర సహాయమునకై ఒడంబడిక చేసికొనవలెననియు తెలుపుచు, మాస్కో యందలి లండన్ టైమ్సు విలేఖరికి మార్షల్ స్టాలిను వ్రాసిన లేఖను నేడు లండన్ టైమ్సు పత్రిక ప్రచురించుచున్నది.

స్టాలిన్ గారి లేఖలో ఈ క్రింది విషయములు కలవు:—

సోవియట్, పోలెండు దేశముల సంబంధముల విషయమున మీరు పంపిన రెండు ప్రశ్నలు మే 3 వ తేదీన అందినవి. వానికి ఈ క్రింది విధముగా ప్రత్యుత్తర మొసంగుచున్నాను:—

ప్రశ్న: హిట్లరు ఏలుబడిలోనున్న జర్మనీ ఓడిపోయిన తరువాత బలీయమును, స్వతంత్రమునగు పోలెండు యేర్పడునట్లు చూచుట సోవియటు ప్రభుత్వమువారి అభిమతమా?

ప్ర: నిస్సంశయముగా నిదియే సోవియటు ప్రభుత్వమువారి అభిమతము.

ప్రశ్న: యుద్ధానంతరము సోవియటు పోలెండు సంబంధములే సిద్ధాంతములపై నాధారపడవలెనని మీ యుద్దేశ్యము.

ప్ర: ఇరుగు పొరుగువారికుండు సుహృద్భావమైనను, పరస్పరగౌరవమునైనను ఈసంబంధము లాధారపడవలెను. సోవియటు యూనియను వారికిని, పోలెండుకును గూడ జర్మనులు ప్రబలశత్రువులగుటచే, పోలెండు ప్రజలు వాంఛించుచో జర్మనీ వారిని ప్రతిఘటించుటకై పరస్పరసహాయమునకుగాను పోలెండు రష్యా దేశములు ఒడంబడికగూడ చేసికొనవచ్చును.

పోలెండు ప్రధాని అంగీకారము

లండన్, మే 6:—

రష్యా - పోలెండు సంబంధముల విషయమై స్టాలినుగారు లండన్ టైమ్సు, న్యూయార్కు టైమ్సు పత్రికలలో గావించిన ప్రకటనపై పోలెండు ప్రధాని జనరల్ సికోర్సిగారిట్లు చెప్పిరి:—

అనేక యుగములనుండి జర్మనులు పోలెండుకును రష్యాకునుగూడ ప్రబల శత్రువులై యుండిరి. సోవియటు రష్యాతో మిత్రభావమునను నుండుటకును, జర్మనీకి ప్రతికూలముగా సంధిచేసికొనుటకును పోలెండుప్రజలు వాంఛించుచున్నారు. ఇంత అనుకూలమైన ప్రకటనను స్టాలిన్ గావించినప్పటికి పోలెండు రాయబారి రష్యాను వదలిపెట్టిన సమయమునను రష్యాలోని పోలిషుప్రజలకు తమ ప్రభుత్వ సహాయమేమియు లేకపోయిన సమయమునను నేను భావోద్రేకము నడంచుకొనుట కష్టము. ఈ ప్రతిబంధకము, ఇట్టి ప్రతిబంధకము లింకను అనేకము లున్నను డిసెంబరు 4 వ తేదీన మే మిరువురుమాకలిసి చేసిన ప్రకటనను 1943 సంవత్సరము మే 4 వ తేదీన నేను గావించిన ఉపన్యాసము నాధారముచేసికొని పోలిష్ రిపబ్లిక్ క్షేమమునకై సోవియటువారు ముందంజవేయుచో అట్టి చర్యకు నిశ్చితమైన ప్రత్యుత్తర మొసంగ నేను సిద్ధముగానున్నాను.

పోలిష్ ప్రభుత్వం వైఖరి

లండన్, మే 6:—

యుద్ధానంతరము జర్మనీకి ప్రతికూలముగా రష్యా-పోలెండు దేశములు ఒడంబడిక చేసుకొనవలెనని స్టాలిను గావించిన సూచనయం దమిడియున్న సిద్ధాంతమును పోలెండు ప్రభుత్వ మంగీకరించుచున్నది. రెండు ప్రభుత్వములవారికి యిట్టి ఒడంబడిక యేర్పడుటకు స్టాలిను లండను టైమ్సులోను, న్యూయార్కు టైమ్సులోను గావించిన ప్రకటన సాధన భూతమగునని గూడ పోలిష్ ప్రభుత్వము తలచుచున్నది.

బల్గేరియా పై రష్యా దండెత్తునా?

జర్మనీ భయము

ఇస్టాంబుల్, మే 6:—

బల్గేరియా నల్లసముద్రపు కోస్తా ప్రాంతమున సైనికశాసనము ప్రకటింపబడినది. ఆకాశమునుండి ఆకాశగోడుగులు వేసికొని రష్యను సైనికులు ఇక్కడ దిగుదురని జర్మనుల భయము. అట్టి పరిస్థితిని ఎదుర్కొనుటకు వారు తగిన ఏర్పాట్లు చేయుచున్నారు. బల్గేరియా జర్మనీ పక్షమున నున్న దేశము.

బల్గేరియా - టర్కీ సరిహద్దులు బంధు

ఇస్టాంబుల్, మే 7:—

బల్గేరియా టర్కీ సరిహద్దులలో రాకపోకలు నిన్నటి నుంచి పూర్తిగా నిలిపివేయబడినవని వార్తలు వచ్చినవి. కాని ఇవి ధృవపరుపబడలేదు.

బల్గేరియా యందంతటను ఇప్పుడు యుద్ధ పరిస్థితులు వ్యాపించియున్నవి.

ఏజియన్ సముద్రంలో యుద్ధం

కైయిరో, మే 7:—

మధ్యప్రాచ్య ప్రకటన:— ఏజియన్ సముద్రంలో మన పోరాటవిమానాలు శత్రువుకు ఉత్తరాన శత్రువుల చిన్ననౌకలను ఎదిర్చినవి. ఒక నౌకను శత్రువులు వదలేశారు. మరికొన్నిటిపై మనవాళ్లు గుండ్లుపేల్చారు. మనవిమానాలు సురక్షితంగా వచ్చినవి.

కేప్‌టౌను, మే 6:—

దక్షిణాఫ్రికా కోస్తావద్ద 5 వేల టన్నుల సరకుల నావను ఒక శత్రు జలాంతర్గామి ముంచి ఆ నావయొక్క కస్తూరును బైదు చేసెను.

బ్రిటిష్ పత్రికల వ్యాఖ్యలు

లండను, మే 7:—

రష్యా-పోలెండు వ్యవహారముల గూర్చి స్టాలిను వ్రాసిన లేఖ విషయమై లండను టైమ్సు పత్రిక యిట్లు వ్రాసెను:—

తిరిగి ఉభయప్రభుత్వాలు తమలోతాము సర్దుబాటు చేసికొనవలెనను సంకల్పం యీ లేఖలో వ్యక్తమగుచున్నది. అమెరికా ఇంగ్లాండులు ఉభయులకూ మధ్య రాయబారములను జరిపి చేయవలసినపని ఇంకా చాలాఉంది, కాని జర్మనీకోటిన పర్యవసానం మాత్రం యీ స్పర్థల ఫలితంగా కలుగనేరదు.

న్యూసు క్రానికలు పత్రిక యిట్లు వ్రాసెను.

ఇదివరలో రష్యాయందు అమెరికను రాయబారిగా పనిచేసిన జోసెఫ్ డేవిస్ గారు మాస్కోకు పోనున్నారు. ఇదిచాలా దివ్యమైనపని. రష్యాప్రభుత్వం యీ యుద్ధం కోసం మిత్రమండలితో ఏకీభవించి వ్యవహరించడమే కాకుండా యుద్ధానంతరం కూడా పోలెండు యొక్క స్వాతంత్ర్యమునే రష్యా కోరుచున్నదని స్టాలిను తెలియచేయుచున్నాడు.

డెయిలీమెయిలు పత్రిక యిట్లు వ్రాసెను:— రష్యా - పోలెండులకు తిరిగి పరస్పర సమాదరణ భావము ఏర్పడుటకు తగిన కృషి జరగవలెననియే కోరుచున్నాము.

న్యూయార్కు టైమ్సు సంతృప్తి

న్యూయార్కు, మే 6:—

రెండుప్రశ్నలకు మార్షల్ స్టాలిను యిచ్చిన సమాధానములు చాలా సంతృప్తికరముగా నున్నవని నేడు న్యూయార్కు టైమ్సుపత్రిక వ్రాసినది.

వేజీలు 840 సంపూర్ణభక్తవిజయము వెల 6-0-0

మన ఆంధ్రులు లెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావునే యిది సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేకభాషలెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివినచే భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దళసరికాగితాలు. కాలికోలైండు. రు 6/- మాత్రమే పంపి రైలుస్టేషన్ తెలుపువారికి ఖర్చులభరించి పుస్తకమంపెదము. సరస్వతీ సవర్ ప్రెస్, రాజమండ్రి.

గమనింపుడు! మేము దినవారీగా తయారు చేయుచున్నవి. ధరలు కోరినవారికి తెలుపుదుము:

మెటల్సు: అన్నిసైజుల ఇత్తడి, రాగి, సీసం, తుత్తునాగం రేకులు, కడ్డీలు, దిమ్మెలు, తీగెలు, ముక్కలు.

ఇనపసామానులు! పట్టుడవు తేలిక అంగిల్సు, ప్లేటులు, రౌండులు, రేకులు, బోల్టులు, నట్టులు, రివెట్లు, రంపాలు, ఆకురాళ్లు, కత్తెరలు దొరకును. నం. 1.

వివరాలకు:— మద్రాసు మెటల్స్ మార్టు, 1/82, సింటోస్ట్రీట్, మద్రాసు. Grams : 'Metalsmart'

'ఫోన్: 3110 : :' జాబు

కావలెను

గుడ్డల, టోకు, చిల్లరవ్యాపారంలో అనుభవంగల సేల్స్‌మెన్ కావలెను. ఇంగ్లీషు తెలిసినవారైనచో మంచిది. జీతము యోగ్యతలను బట్టియుండును. యోగ్యతాపత్రముల జాబితాలతో దరఖాస్తులు పంపుకొనుడు.

Kewalrams, The white Shop, Rattan Bazar, Madras.

మేనేజింగ్, ప్రైవేటు రతనబజారు, మద్రాసు.

రోజువారీగా మా కోయంబత్తూరు నూలు బజారు ధరలను తెలిసికొనుటకు వర్తకులు కావలెను. వ్యాపారం చేయుటకు ధరలు సరిచూచుకొనుటకు మిక్కిలిలాభదాయకమైనది. వివరములకు : ఎస్. ఆర్. బి. మణి అండ్ కో., యూరన్‌బ్రోకర్లు అండ్ మార్కెట్ రిపోర్టర్లు. 12/173, ఒప్పనకరవీధి, కోయంబత్తూరు.

పెండరు నోటీసు

త్రాడిపత్రివద్ద పెన్నార్ నదిపైనున్న వంతెనవద్ద కలియుచోట్ల రోడ్డును యేర్పరచి కంకరవేయుటకు, 24-5-43 వ తేదీన ఉదయం 11 గం॥లవరకు, తాడిపత్రి స్పెషల్ జిల్లాబోర్డు ఇంజనీరుగారిచే, పెండర్లు కోరబడుచున్నవి. అంచనా మొత్తం రు. 30,500 లు. మొత్తముల షెడ్యూలు, యితర డాక్యుమెంట్లు స్పెషల్ యింజనీరుగారివద్ద రు 1/- చెల్లించి తీసికొనవచ్చును. పదరు మొత్తము వాపసుచేయబడదు.

తాడిపత్రి 4-5-43 } జి. వెంకటాచలంపిళ్లై, స్పెషల్ జిల్లాబోర్డు ఇంజనీరు.

వేలం నోటీసు

విజయనగరం ఏ తాణాఅయినవాడ గ్రామం సర్వే 133/A రు యు 19-47 ట్లు బజారు మెట్టుభూమి తే 13-5-43 దీని విజయనగరం కోటలో సాగు హక్కు నజరానాకు బహిరంగముగ యూలాం వేయబడును. యీ నెల 31-వ తేదిని, చోడవరం ఏ తాణా వేచలం గ్రామం సర్వే 78/A, 81 ర్లలో సుమారు యు 12-78 ట్లున్నూ మేడచర్ల గ్రామం సర్వే 1/B రులో యు 13-85 ట్లున్నూ, చోడవరం తాణా ఆఫీసువద్ద, పదరు బజారు భూములలోని సాగు హక్కు నజరానాకు యూలాం వేయబడును.

(సం) కే. ఎస్. అనంతరామన్.

ఐ. సి. ఎస్.

నోటీసు

మద్రాసుహైకోర్టు ఆఫ్ జూడికేచర్

ఆర్డినరీ ఒరిజినల్ సివిల్ జూరిస్‌డిక్షన్

ఒ. పి. నం. 117 ఆఫ్ 1943

ఇండియా కంపెనీల చట్టము విషయంలోన (1913 సం॥ 7 వ చట్టము)

ఇందిరాదేవి ఫిలింసు లిమిటెడ్, కడప విషయంలోను

పిటీషనరు:— జి. ఎస్. మునియప్పరావు

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1913 ఇండియన్ కంపెనీల చట్టములోని 166 వ శెక్షను ననుసరించి యీ పైకంపెనీని వైండింగ్ అప్ చేయుటకు నదిగా కోరుచు పిటీషనరు తరఫున, యీ క్రింద సంతకము చేసినవారు 1943 సం॥ ఏప్రిల్ 28 వ తేదీన దాఖలుచేసిన పిటీషను 1943 సం॥ ఏప్రిల్ 28 వ తేదీన అడ్మిట్ చేయబడెను. పదరు పిటీషను, 1943 సం॥ జూలై 15 వ తేదీన ఛేంబర్సులో కోర్టుమజరుపు జడ్జిగారి సమక్షమున విచారణకు ఉత్తర్వుచేయబడెను. పదరు పిటీషనులో కోరినరీతి ఉత్తర్వుచేయుటకు మీరు ఆక్షేపింపదలచినగాని లేక బలపరచగోరినగాని స్వయముగా గాని లేక అడ్వకేటుద్వారా గాని, విచారణకాలమున హాజరు కావలెను పదరు పిటీషను నకలు కావలసిన యిదిరుసంతకము దారునకు, దానికను రుసుము చెల్లించి తీసికొనవచ్చును.

ఈ 1943 మే 5 వ తేదీ, మద్రాసు.

మద్రాసు 5-5-43 } వి. రాధాకృష్ణయ్య, జి. వెంకటరామశాస్త్రి, పిటీషనరు తరఫు అడ్వకేట్లు, 1, లాచేంబర్సు, హైకోర్టుభవనములు, మద్రాస్.

ఉచితము

నెలకు రూ. 775/-లు గణించుకొండి

నెలకు రూ. 775/-లు సంపాదించుకొనాలని కుతూహలం గలిగి, మా రియల్ ఫ్రెంచిగోల్డు వజ్రపు ఫౌన్టెన్ పెన్నులు ఏజన్సీని పంపాడించుకొనండి. ఇవి ఫ్రెంచిగోల్డు వజ్రపు ఫౌన్టెన్ పెన్నులు, ఒకటి కాదు, రెండు కాదు, కొత్తమోడర్నుగా ఉన్నవి. అందరు కొనుటకు చాలా బాగుగా కనబడుచున్నవి. ఉచితం—అందువలన మీరు మీ పేరు మరియు అడ్రసు వ్రాసి పంపండి. వివరములకు వ్రాయుడి.

A(2-85)

THE ALLIED TRADERS, (A. P.) P. B. 261, Lahore.

గంటలపంచాంగం

స్వభానుసం॥ వైశాఖ శు॥ చవితి

1943 సం॥ మే 8 శనివారం

శ॥ వ॥ రా॥ 6-42 మృగ ఉ 8-11 వర్జ్యం సా॥ 5-23 ల 7-8 కు.

శు॥ పంచమి మే 9 ఆదివారం

ఆ॥ పం॥ రా॥ 7-30 ఆర్ద్రా ఉ 10-27 వర్జ్యం రా॥ 11-46 ల 1-32 కు.

ఆంధ్రపత్రిక

స్వభానుసం॥ వైశాఖ శు॥ తృతీయ శుక్రవారము

చవుకబట్ట

చవుకగుడ్డ విషయమున మదరాసు ప్రభుత్వమువా రెట్టకేల కొకనిర్ణయమునకు వచ్చిరి. కేంద్రప్రభుత్వమువారు 'స్టాండర్డు' గుడ్డను తయారుచేయించి సరఫరాచేయుటకేర్పరచిన కార్యక్రమమునం దీకతాము గూడ పాల్గొనెదరట; ఇతరరాష్ట్రము లన్నియు, కొన్ని నెలలకు ముందే ఇట్టినిర్ణయమునకు వచ్చినవి. వాని కెంతెంతసరకుకు ప్రత్యేకింపవలెనో కేంద్రప్రభుత్వమువా రిదివరకే నిర్ణయించిరి. కొన్ని రాష్ట్రములలో ప్రజలకీ గుడ్డ ఇదివరకే సరఫరా యగుచున్నది. మద్రాసు ప్రభుత్వ మిందు పాల్గొనుటకు మొదట నిరాకరించు టెందులకు. ఇంత రాద్ధాంత మెందుకు. ఇతర రాష్ట్రములకు చవుక గుడ్డ లభించుచుండ రాష్ట్రము నందలి ప్రజలను చవుకబట్టకొరకు అల్లాడ చేయు టెందులకు?

ఈ సందర్భమున, మదరాసు ప్రభుత్వము వారి వైఖరి ఎంత లవిచారితమైనదో, వారి ప్రకటనవలననే దెలియుచున్నది. అధికారుల లెక్కల ప్రకారమే ఈ రాష్ట్రమున ప్రజలకు తలకు 1-కి 17 గజముల గుడ్డ కావలసియున్నది; రాష్ట్రమునందలి ఉత్పత్తి అంతయు కలసినను, తలకు 1-కి 9 గజములకంటె ఎక్కువ లభింపదు. ఇది ప్రజలకు గానలసిన దానిలో సుమారు నూటికి 50 వంతులు. లోటుపడిన మిగతా 50 వంతుల సరకును, ఇతర ప్రాంతములనుండి తెచ్చుకొనవలసియున్నదను విషయము ప్రభుత్వము వారికి మొదట దెలియదా. దీనిని భర్తీ చేసికొనుటకు కేంద్రప్రభుత్వము వారొసగు స్టాండర్డు గుడ్డను గూడ అంగీకరించు టవసరమగు విషయము, అధికారుల కపుడెటుల తోచలేదు! అధికారు లీపొరబాటు నింత ఆలస్యముగనైనను సవరించుకొనజూచుట ప్రజల అదృష్ట మనియే చెప్పవలెను.

ఈ స్టాండర్డు గుడ్డల సప్లయి ఏర్పాటుల మూడు నెలలవరకు అమలు జరిపి చూచెద మనియు, దీనివలన చేనేత పరిశ్రమస్థితి హీనమగునెడల అపుడు పునరాలోచించెద మనియు ప్రభుత్వము వారు దెలుపుచున్నారు. చేనేతపరిశ్రమకు సాయ మొసర్చి అభివృద్ధిపరుపవలెనను విషయమున భిన్నాభిప్రాయము లుండవు. కాని పేదలకు చవుకగుడ్డను సప్లయి చేయుట అంతకంటె తక్కువ అవసరము గాదు. స్టాండర్డు గుడ్డ చాలముతకయగుటచే, పేదలు మాత్రమే దాని నుపయోగించెదరు. కనుక [illegible] పెంచినను [illegible], యెవరు గాని ఆమోదించెద రని తలంపము. చేమగ్గములపై తయారగు బట్ట లింతకంటె మేలుగ నుండవచ్చును. మధ్యతరగతులప్రజలును, ధనికులును వీని నుపయోగింతురు. కనుక, వారు తయారుచేయు గుడ్డ ధర కొంచెము హెచ్చుగ నున్నను, చెల్లక పోదు. ప్రభుత్వము వారు చవుక ధరలకు నూలు కొని, చేమగ్గములవారి కొసగ దలచిరి గనుక, చేనేత గుడ్డలకును స్టాండర్డు గుడ్డకును గల వ్యత్యాసమెక్కువగ నుండదు. అందుచే స్టాండర్డు గుడ్డ ప్రవేశముచే చేనేత పరిశ్రమ మూలబడునని తలంప నక్కరలేదు. ఒకవేళ కొంత పోటీ ఏర్పడినను గూడ, ప్రభుత్వము వారా పరిశ్రమకు ఇతరవిధములుగ సహాయమొసర్చి నిలబెట్టుటకు ప్రయత్నింపవలెనే గాని, ఈ కాటకపు రోజులలో పేదప్రజలకు ధరల హెచ్చింపజేయు పద్ధతులను ఏమాత్రమును దలపెట్టరాదు.

అజ్ఞానం

గురువారం నాడు కామన్సు సభలో భారతదేశ సమస్యలను గురించి ఎమెరీగారి రిచ్చిన సమాధానాలకు ఎవ్వరూ ఆశ్చర్యం చెందనక్కరలేదు. ఎమెరీగారి ధోరణి మా పాఠకులకు చిరపరిచితమే. అడిగిన ప్రశ్నకల్లా ఆకున అందకుండా, పోకన పొందకుండా సమాధానమివ్వడంలో అతడికతడే సాటి.

బెంగాలు మాజీప్రధాని ఫజులుల్ హక్కుగారిచేత బలవంతంగా రాజీనామాలేఖపైన గవర్నరు సంతకం పెట్టించడాన్ని గురించి సోరన్ సెన్‌గారడగ్గా, ఆలేఖ నకలును తాము చూడనేలేదనీ, ఇతరు లెవ్వరో రాజీనామా పెట్టించారనడం నిజంకాదనీ ఎమెరీగారు జవాబిచ్చారు. బెంగాలు గవర్నరుగారికీ తమకూ జరిగిన సంభాషణా, సంభాషణానంతరం అంతకుముందే తయారుచేసివుంచిన పుత్తరం పైన గవర్నరుగారు తమ చేత చేవ్రాలు పెట్టించుకోటమూ, లోగడ తమతో మాట్లాడిన వివిధ పక్ష మంత్రివర్గ విషయం నిరమించి గవర్నరుగారు ఆరాత్రికిరాత్రే హక్కుగారి రాజీనామాను తా మంగీకరించినట్టు ఇంటికి కబురంపటమూ, యీ నవద్విసయాలు పూనగుచ్చినట్టు ఫజులుల్ హక్కుగారు బహిరంగంగా వెల్లడించారు; పత్రికల్లో ప్రకటించారు. కాని, ఇంతవరకు ప్రభుత్వం వారు ఔననిగాని, కాదనిగాని ఈ విషయమై మాట్లాడలేదు. హక్కుగారు తెల్పినవిషయాలు అసత్యమైనట్టయితే ప్రభుత్వంవారి మౌనముద్రకు హేతువేమి? ఇక్కడిప్రభుత్వమే మాటాడకుండా పూరుకున్నప్పుడు హక్కుగారి రాజీనామాలేఖనైనా చదవని ఎమెరీగారు రాజీనామా ఇతరుల మాట మీద యిప్పించబడ లేదనటానికి ఆధారం ఏమిటి?

అదేమైనా ఈవిషయం తమకు సంబంధించింది కాదనీ, 'బెంగాలు పార్లమెంటు!' నిర్ణయించవలసిన విషయమనీ అన్నారు. దక్షిణాఫ్రికా ప్రభుత్వంవారు ఆదేశపుభారతీయులపైన అమలుజరపనున్న భూనివేధ శాసనానికి ప్రతీకారంగా ఇండియా లోదక్షిణాఫ్రికాప్రజలపైన అలాంటి నివేధశాసనాన్ని భారతప్రభుత్వం వారు అమలుజరుపుతారా అని మరొక కార్మికసభ్యుడడిగినప్రశ్నకు ఎమెరీగారు ఆశాసనం ఏస్థితిలో వుందో తమకు తెలియదనీ, భారతప్రభుత్వంవారి ఉద్దేశ మేమైనదీ అంతకంటే తమ కెరుక లేదనీ, తడవును కోకుండా బదులుచెప్పారు. నెలనెలకు 5555 రూపాయల చేతనాన్ని పుచ్చుకోటం భారతీయులకు అత్యవసర ప్రధానమైన విషయాలలో కూడా ఇలాంటి అజ్ఞానాన్ని ప్రదర్శించటానికేనా? ఒకవేళ తమకు తెలిసివుండికన్నీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పటంవల్ల మరి కొంత సంకటం ఏర్పడనచ్చునని పుద్దేశించి తెలియనట్టునటించారా? రెంటిలో ఏదైనప్పటికీ ఇండియా కార్యదర్శి అంతటివాని విషయంలో ఇది క్షంతవ్యం కాదు. 'భారతశాసనసభలో ప్రవేశపెట్టిన ప్రతీకారశాసనాలను ఇండియాలో వుండే దక్షిణాఫ్రికా దేశస్థులమీద త్వరలో అమలు జరిపేట్టు చూస్తారా' అని మరొక రడిగిన ప్రశ్నకు 'అది నా పనిగాదు, మరొక 'పార్లమెంటు'కు సంబంధించిన పని' అని సమాధానంచెప్పారు. భారతదేశాన్ని గురించి పార్లమెంటులోనూ, వెలుపలనూ మహాపన్యాసాలు చేయటం మినహా, భారతకార్యదర్శిగా తమ పని లేవైనదన్నీ ఎమెరీగారు వివరిస్తే బాగుండేది. భారతశాసనసభనూ, బెంగాలు శాసనసభనూ 'పార్లమెంటుల'ని చమత్కరించి వక్రీంచినందుకు ఎమెరీగారి హాస్యవాచో వైపుణ్యాన్ని హర్షించవలసిందే!

భారత రాజకీయ పక్షాలకూ బ్రిటిషు ప్రభుత్వానికీ సమాధానం కుదిర్చే విషయమై అనుకూల ఫలితాలు కలిగే అవకాశాలేమీ లేవని ఎమెరీగారు వాక్రుచ్చారు. తక్కిన విషయాలన్నిట్లోనూ అజ్ఞానం ప్రకటించిన ఎమెరీగారికి ఈ విషయంలో మాత్రం ఇంత నిర్ధారణగానూ, ఇంత నిస్సంశయంగానూ బదులు చెప్పగల సమర్థత ఎలా వచ్చిందో? బహుశా ఇలాంటి సమాధానం చెప్పటానికి భారతదేశ పరిస్థితులను తెలుసుకోవలసిన పనే లేదేమో!

బెంగాలు ఆగ్నేయభాగంలో జపాను విమానదాడి

ఢిల్లీ, మే 6:—

బెంగాలు ఆగ్నేయ భాగంలోని ఒక విమానాశ్రయంమీద నిన్న ఉదయం జపాను విమానాలు బాంబులు వేసెను. కలిగిన నష్టం అత్యల్పం. కొలదిమంది జనులకు దెబ్బలు తగిలెను.

హైనాను దీవిపై అమెరికను విమానదాడి

చుంకింగు, మే 6:—

హైనాను దీవిలోని దక్షిణాగ్రకుండున్న సామా ప్రాంతంలోను ఇండోచైనాలోని హైఫాంగుమీదను హానోయిమీదను అమెరికను విమానాలు బాంబులు వేసెను.

వేహాకుపై తీవ్రవిమానదాడి

లండను, మే 6:—

వేహాకుమీదను మిత్రవిమానాలు బాంబులు వేసెను. 5 వేలటన్నుల జపానువాహనౌకలు తునుకలుబడెను. 5 వేలటన్నుల జపానువాహనలు మరొక రెంటికి బాగా దెబ్బతగిలెను. అవి ధ్వంసమైయుండగలవు.

స్వీడెన్ వర్తకం

లండను, మే 7:—

యుద్ధ దేశాలతో ఉత్తరప్రత్యుత్తరాల ఫలితంగా స్వీడనుకు తటస్థ రాజ్యాలకు (అనగా ఆక్సిస్ లేని దేశాలకు) వ్యాపారం పరిమితులలో జరుగుతోందని అధికారవార్త.

జర్మనీ జాగ్రత

లండను, మే 6:—

నార్వేమంచి తీరాన దిగువకు విమానఘ్న శతఘ్నులను నెలకొల్పి దాడి నెదుర్కొటానికి జర్మనీ సాలా జాగ్రత్త పడుతోందని తెలుస్తోంది.

అరువు కవులు

లండను, మే 6:—

మార్చిలో అరువుకవులు వ్యాపారం 7050 లక్షల డాలర్లు జరిగిందని వ్యవహార్థ పైటెవన్ చెప్పాడు.

మధ్యప్రాచ్య సప్లయి కౌన్సిలు సమావేశం

లండను, మే 6:—

కైరో-మధ్యప్రాచ్య దేశాలన్నిటి నుంచిన్నీ, బ్రిటిషు అమెరికను అభివృద్ధి లను ప్రతినిధులు కైరోలో ఇవాళ ప్రారంభమైన సప్లయి సమావేశానికి వచ్చారు.

మంత్రి లేసీ రాయ్ వారికర్తగారలు ప్రారంభోపన్యాసాలలో మధ్యప్రాచ్య సరఫరా విషయాని చెంత అవసరమైన మాట్లాడారు.

రష్యాయుద్ధం

నవరాసిస్కుకు 8 మైళ్లలో రష్యనుసేన

మాస్కో, మే 6:—

కాకససులో క్యూబాను ప్రవేశమున క్యూబానదికి దక్షిణమున 5 మైళ్ల దూరమునుండి ఇంకను దక్షిణమున పెద్దే జావస్కయావరకు 17 మైళ్ల పొడుగున విస్తరించియుండిన జర్మను రక్షణలను ఛేదించి సోవియటుసేనలు నవరాసిస్కు రేవు పట్టణము యొక్క ఉత్తరభాగమును ఈశాన్య దిశనుండి సమీపించి ఇప్పుడు సరిగా 8 మైళ్ల దూరమున నున్నవి. నవరాసిస్కు పట్టణ దక్షిణభాగము ఇదివరకు నుండి రష్యనుల వశమునందే యున్నది.



జర్మను నష్టము

క్రిమ్స్కయావద్ద 7 వేలమందిని, అన్నటి నుండి నవరాసిస్కుకు వచ్చు మార్గమున నిన్న నాలుగువందల మందిని శత్రువు బలియిచ్చెను. రష్యనులకే ఇక్కడ ఎక్కువ విమానములున్నవి. వాటి నిరంకుశ విహారము శత్రువుకు అనుకోని ఇబ్బందులను తెచ్చిపెట్టుచున్నది.

సోవియటు విమానదాడులు

జర్మనులు సేనలను ఆయుధసామగ్రిని చేర్చి పెట్టుకొన్న కొప్ప కేంద్రములగు నీప్రోపెట్రోవస్కు క్రెమెంచెగ్ బ్రియాన్స్కల మీద సోవియటు విమానములు చేసిన బాంబులవల్ల అత్యధికనష్టము కలిగెను. మంటలకు అంతులేదు.

నవరాసిస్కుకు రష్యనుసేన 5 మైళ్ల దూరం

మాస్కో, మే 7:—

రష్యనుసేన ఇంకను ముందుకు త్రోసికొనివచ్చినది. నవరాసిస్కుకు 5 మైళ్ల దూరములోనున్నది.

నవరాసిస్కులోని శత్రుసేన ఉత్తరంగా అనపాకు పారిపోకుండ ఆగోడును రష్యనులు స్వాధీనపరచుకొనుచున్నారు.

సమాలోచనకు మంచి ఏర్పాట్లుండవలెను

పార్లమెంటులో సూచనలు

లండను, మే 6:—

మిత్రమండలివారికి అనుకూలభావ మేర్పడుటకు క్రొత్తపద్ధతుల నవలంబించు టవసరమని నేడు కామన్సుసభలో చాలామంది లేబర్ సభ్యులు, కాన్సర్వేటివు పార్టీసభ్యులు సూచించిరి.

అట్లీ ప్రత్యుత్తరము

వైపర్తిక స్థితిగతులను ఇతర విషయములను పరిగణించుచో ప్రస్తుత యేర్పాటులే అత్యుత్తమమైనవని డెప్యుటీ ప్రధాని అట్లీగారు సమాధానము చెప్పిరి.

సమాలోచనకు సరియైన యేర్పాటులున్నచో యితరుల కలిగిన విభేదములు కలిగియుండెడివి కావను సూచనకు ప్రత్యుత్తర మొసంగుచు సమాలోచనల కేదో ఒక విధమైన యేర్పాటున్నంత మాత్రముచేత విభేదము లుదయింపకుండ బోవని అట్లీగారు చెప్పిరి.

అరకాను యుద్ధం

ఒక కొండనుండి జపానుసేన తరిమివేయబడెను

ఢిల్లీ, మే 6:—

అరకానులో మాయూకొండల వరుసకు పశ్చిమంగా గస్తీసేనలు చుకుకగా పని చేయుచున్నవి. బూతెడాంగుకు వైరృతిగా మనసేనలు కొలది శత్రుసైనికదళములతో పోరాడుచున్నవి. మాంగ్డా-బూతెడాంగు రోడ్డు సమీపంలో ఒక కొండపై జపానుసేన ఆక్రమించెను. అచటినుండి ఆ జపానుసేన తరిమివేయబడెను. అక్కడక్కడ చెల్లాచెదరుగా ఒకటిరెండు జపానుసైనికుల జట్లుకలవు. నిన్న బ్రిటిషు విమానాలు శత్రువుల స్థావరములమీద బాంబులువేసెను.

గతరాత్రి ప్రోం నగరంలోని రైలు స్టేషనుమీద బ్రిటిషువిమానాలు బాంబులు వేసెను.

మన విమానాలు భద్రంగా తిరిగివచ్చెను.

అమెరికను విమానాలు టాంగూమీద 30 బాంబులు వేసెను. రైలురోడ్డుమీద నున్న వాగనులు ఇంజను ధ్వంసమైనవి.

జనరలు ఆండ్రూస్ స్థానే కొత్త అమెరికను సేనాని

వాషింగటను, మే 6:—

యూరోపియను యుద్ధరంగాలలోని అమెరికను సేనలకు సర్వసేనానిగా వ్యవహరించు చుండిన జనరలు ఆండ్రూసుగారు విమాన ప్రమాదంలో మరణించినందున వారిస్థానే లెఫ్టినెంటు జనరలు జాకబు డెవర్సుగారు నియమింపబడిరని అమెరికా ప్రభుత్వ యుద్ధకార్యదర్శి స్టిమ్సుగారు ప్రకటించిరి.

అయిస్లాండుపద్ద క్రింపడి ధ్వంసమైన విమానంలో ఆండ్రూసుగారు మరణించిరి. దానిలో వారుగాక మరొక 15 మంగూడా ఉన్నారు.

ఈ ప్రమాదము మంచు కూడా మరణించిరి. జార్జి యీనెలు గారు మాత్రం బతుకుతెరువుతిరి.

లండను, మే 7:—

మెటూరుకు ఆగ్నేయమున టర్కీనిదుకు పోవు కూర్గునుడ ఫ్లైట్లీటెంటు వాటి అనెకి కనబడిన నుండుకు పోయెను.

కేశవతలపాడేగారి కేసు

బొంబాయి హైకోర్టు ఐంచితీర్పు

బొంబాయి, మే 7:—

కేశవతలపాడేగారు ఫెడరలు కోర్టులో కేసును పెట్టినందువల్లనే 26 వ నిబంధన చెల్లదను ఫెడరలుకోర్టువారు తీర్పుచెప్పారు. ఈకేసును ఫెడరలుకోర్టువారు బొంబాయి హైకోర్టుకు పంపారు. బొంబాయి హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి సర్ జాన్ బ్యూమారిటుగారున్ను న్యాయమూర్తి చానులాగారున్ను న్యాయమూర్తి పెట్టిగారున్ను ఈవాళ పుబులెంగా యేర్పడి యీకేసును గురించి విచారణచేశారు.

"ఫెడరలుకోర్టువారి తీర్పు ననుసరించి ముద్దాయిని విడుదల చేయవలెను" అని న్యాయమూర్తి పెట్టిగారు ప్రత్యేకంగా తీర్పు వ్రాశారు.

"బొంబాయి హైకోర్టువారి రిదివరకు యిచ్చిన తీర్పును రద్దుచేసి ఫెడరలు కోర్టువారు కొత్తగా తీర్పుచెప్పి వుండలేదు. వారు పుత్తరువును చేసివుండలేదు తాము చేసిన సూచనలప్రకారం బొంబాయి హైకోర్టువారు యీ కేసును పరిష్కరించవలెనని మాత్రమే ఫెడరలు కోర్టువారు తమతీర్పులో వ్రాశారు. హైకోర్టులవారు ఫెడరల్ కోర్టువారి ఉత్తరువులను అమలు జరుపవలెనని ఇండియా ప్రభుత్వ చట్టం 20 వ శెక్షనులోవుంది. మేము అమలుజరుపవలసిన పుత్తరులేదో మాకు తెలియడంలేదు. గన మేము ఈ కేసును మళ్లీ ఫెడరలుకోర్టువారికే పంపుకున్నాము అని ప్రధాన న్యాయమూర్తియున్ను న్యాయమూర్తి బాగలాగారున్ను వేరు వేరుగా తమ తీర్పులలో వ్రాశారు. కాని పీరిద్దరి అభిప్రాయమును వక్రరీతిగానే వుంది.

లాహోరు హైకోర్టువారి తీర్పు

లాహోరు, మే 6:—

జే. ర. చట్టం 26 వ నిబంధన చెల్లదని ఫెడరలుకోర్టువారు తీర్పు చెప్పారు గనక ఆ నిబంధనకింద అరెస్టుచేయబడినవారి నందరిని వదలివేయవలెను అని ఆ నిబంధనకింద అరెస్టుచేయబడి పంజాబులో ఫిరోజ్‌పూరు జిల్లాజయిలులో సెక్యూరిటీ ప్రైదీలుగావుంచబడిన తేజదినపత్రికా సంపాదకుడు రామలాలువర్మగారున్ను మరి 19 మందిన్ని జైలు అధికారుల ద్వారా లాహోరు హైకోర్టువారికి అర్జీలను పంపారు.

కొత్త అర్డినెన్సువల్ల 26 వ నిబంధన మళ్లీ న్యాయశాస్త్ర సమ్మతమైనది గనక వీరిని వదలివేయ నవసరంలేదు. అని న్యాయమూర్తి మునీరుగారు యీరోజుతీర్పు చెప్పారు.

ఉత్కళంలో అరెస్టులు మొత్తం

కటకు, మే 6:—

మొన్నను కటకులో పత్రికా విలేఖరుల సభ జరిగింది. ఆ సభలో ప్రభుత్వప్రధాన కార్యదర్శి చాలా విషయాలను చెప్పాడు.

"రాజకీయ అల్లరులలో పాల్గొన్నందుకు ఉత్కళంలో జే. ర. చట్టం 26 వ నిబంధన కింద యిప్పటివరకు 336 మందిని అరెస్టు చేశారు. వీరినందరిని వెరసాలలో సెక్యూరిటీ ప్రైదీలుగా వుంచారు. వీరిమీద కోర్టులలో కేసులను పెయ్యలేదు. ఈ చట్టం యితర నిబంధనల కింద చాలామంది మీద కోర్టులలో కేసులను చేశారు. వారిలో 1885 మందికి కోర్టులవారు శిక్షలను వేశారు.

క్రొత్త రాజప్రతినిధి

మంత్రులలో నొకరు నియమింపబడవచ్చును

మాంచెస్టర్, మే 6:—

మాంచెస్టర్ గార్డియను రాజకీయ విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

క్రొత్త రాజప్రతినిధి ఈ మాసాంతమున నియమింపబడునని తెలియుచున్నది. లిన్‌లిత్‌గో ప్రభువు ఉద్యోగకాలమును మరియొక సారి పొడిగింప వీలులేదు. గత సమయమున గూడ ఆయన ఉద్యోగకాలము పొడిగించు విషయము సందేహాస్పదముగా నుండెను. లిన్‌లిత్‌గో ప్రభువు స్థానము నాక్రమించుటకు సమర్థులు లేరనికాదు. చాలమంది యున్నారు. కాని సమర్థులను వారు భారము తలదాల్చ నిష్టపడలేదని మరల ఆయననే ఉద్యోగములోని యిమించుటవల్ల తెలియవచ్చెను. మరల యిప్పుడు వారిట్టి అయిష్టతనే చూపుదురని తలపకీలులేదు. క్రొత్త రాజప్రతినిధిని నియమించుట తప్పని సరియనుటచే దేశభక్తి ప్రపూరితులనువారు నియామకము నంగీకరింపరని గారంటీ ఏర్పడినది.

క్రొత్త రాజప్రతినిధి నిర్ణయము మంచిదగుదేలు. కాని ప్రభుత్వవర్గము నందలి వారినుండియే నియామకము జరుగునను సూచనలు కొనవస్తున్నవి. మంత్రులలో నొకరిని రాజప్రతినిధిగా నియమింపవలసి వస్తుందో, అట్లే, పదో జాకు అండర్సన్, పదో ఆర్చిబాల్డు కిన్లోచుగారలు అవకాశాలుగలవు. మంత్రులలోనొకరిని రాజప్రతినిధిగా నియమించుటవలన ప్రభుత్వములో ఖాళీ మన్నట్లు కొన్ని పదవులు ఏర్పడవచ్చును.

బాంబుఫాక్టరీ కేసు విచారణ

క్రిమినలుకోర్టుల ఆర్డినెన్సు చెల్లదని వాదం

కరాచీ, మే 6:—

కరాచీ బాంబుఫాక్టరీ కేసును విచారణ చేయడానికి దొరతనంవారు హసనల్లీ ఆఘాగారిని స్పెషలుజడ్జీగా నియమించారు. 1942 క్రిమినలుకోర్టుల ఆర్డినెన్సు చెల్లదు. ఈ కేసును విచారణచేయడానికి స్పెషలు కోర్టుకు అధికారంలేదు. అని ముద్దాయిల న్యాయవాదులు సిటీషను పెట్టారు.

క్రిమినలుకోర్టుల ఆర్డినెన్సు చెల్లుతుందా చెల్లదా అనే విషయమునుగురించి విచారణ చేయడానికి తనకు అధికారం లేదనియు, సెషన్సుకోర్టులో విచారణ జరగవలసిన ఒక కేసును కింది కోర్టువారు సెషన్సు కోర్టుకు పంపక పూర్వం అనగా దానిని గురించి సెషన్సుకోర్టులో యింకా విచారణ ప్రారంభం కాకుండా వున్నట్టయితే ఆ కేసుని విచారణ నిమిత్తం ఒక స్పెషలు కోర్టుకు పంపవచ్చును. అని బొంబాయి హైకోర్టు ఫుబులెంచివా రిదివరకు మరో కేసులో తీర్పు చెప్పివున్నారు గనక తాను ఆ తీర్పుపైననే ఆధారపడుతున్నట్టున్నా, ఈ బాంబుఫాక్టరీ కేసును విచారణ చేయడానికి స్పెషలు జడ్జియైన తనకు అధికారంవున్నట్టున్న ఆఘాగారు కోర్టులో చెప్పారు. తరువాత అఘాగారులు కోర్టులో యిచ్చిన సాక్షివాంగ్మూలాలను ఆఘాగారు నమోదుచేసుకొన్నారు.

పవునరు కుట్రకేసులో ముద్దాయిల విడుదల

వార్ధా, మే 6:—

శంకరభాయి సూర్యభాను, శంకర బాబూల్కరు, నల్వాడి ఆశారాం అనేవారున్ను మరికొందరున్ను కలిసి కుట్రపన్ని పోలీగాపు తీగెలను పరికారు, వక టపాపెట్టెపైన తీసుకొనిపోయారు, అని పోలీసువారు కేసు చేశారు. దేశరక్షణచట్టం 129 వ నిబంధనకింద సూర్యభానును, 26 వ నిబంధనకింద బాబూల్కరును అరెస్టుచేశారు. శంకరభాయిని మరొక కేసులో శిక్షించ యబడెను. వీరు నుగ్గురున్ను నేరంచేసినట్టు బుజువుకాలేదు గనక వీరిని వదలివేయవలెనని యీవాళ వార్ధా స్పెషలు జడ్జి తీర్పుచెప్పాడు.

కలకత్తాలో ఇళ్లసోదాలు

కలకత్తా, మే 7:—

నిన్న 6 వ తేదీన కలకత్తా ఉత్తరభాగంలో పకయింటిని పోలీసువారు సోదాచేశారు. వకనిని అరెస్టుచేశారు.

డాక్టరు పి. ఆర్. చౌదరిగారికి శిక్ష

మాంట్రియాలో సంగపాంపు ప్రాంతంలో పోలిటికలు ఆఫీసరు ఎస్పిఎలు పర్వీసెసు మెయింటినెన్సు ఉత్తరవుకింద డాక్టరు పి. ఆర్. చౌదరీగారికి నిన్నను ఆరునెలలు జైలు శిక్ష వేశాడు.

సాహెబ్ నస్కరికి మరణిక

లండను, మే 6:—

మధ్యప్రాచ్యదేశములో బ్రిటిషు జలాంతర్గామి "సాహెబ్" మునిగినదని తెప్పలూడికి కొనిపోబడినవారు చెబుతున్నారు. శత్రువులప్రకారం ఒకటిన్న అధికారి ఇరువదిన్న అధికారులు 41 మంది బాబులు ప్రైవేటు సైన్యమువారు చెందినవారు.